www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్
ఫోన్‌కి చేయగలరు :
☎ 82474 67562
Email Id : nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక



| సంపుటి : 14 | సంచిక : 87 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19,శుక్రవారం,జూన్, 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 87 | Rangareddy | Editor : Aela.Purushotham | 19,Friday,June,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# మూసీ, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులు పూర్తి చేసి తీరుతాం





హయత్ నగర్, జూన్ 18, (నగర నిజం) :తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోని ఇతర మహానగరాలు ఎదుర్కొంటున్న కాలుష్యం, వరదల వంటి సమస్యలు హైదరాబాద్‌కు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఎల్‌బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని గుర్రంగూడ ఎకో పార్కులో వనమహోత్సవం--2026 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్క నాటి, ఎకో పార్కులో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశీలించారు.వనమహోత్సవంలో భాగంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మొక్కల నాటకం, అటవీ అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన రూ.35.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. గుర్రంగూడ రిజర్వ్ అటవీ ప్రాంతంలో రూ.17.84 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే నిజామాబాద్, కొత్తగూడెం, హనుమకొండ, మెదక్, మహబూబ్‌నగర్, ములుగు, నారాయణపేట, భూపాలపల్లి, సంగారెడ్డి, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో రూ.17.66 కోట్ల విలువైన పట్టణ పార్కులు, ఎకో పార్కులు, జంతు సంరక్షణ కేంద్రాల ఆధునీకరణ, పర్యావరణ మౌలిక వసతుల అభివృద్ధి పనులను దూరసంబంధ విధానంలో ప్రారంభించారు.సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి మూసీ నది ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ ప్రమాణాలతో రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని చెప్పారు. సబర్మతి, గంగా, యమునా నదుల రివర్ ఫ్రంట్‌ల కంటే మెరుగైన విధంగా మూసీ రివర్ ఫ్రంట్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు.గతంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అభివృద్ధి ఒకే ప్రాంతానికి పరిమితమైందని, ఎల్‌బీ నగర్, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, హయత్ నగర్, గుర్రంగూడ, బైరామల్ గూడ, సాయబ్ నగర్ ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని చెప్పారు. అందులో భాగంగా రూ.2,400 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాల పండ్ల మార్కెట్ నిర్మాణం జరుగుతోందని వివరించారు.గుర్రంగూడలో ప్రభుత్వ భూములను రక్షించేందుకు సుప్రీంకోర్టులో బలంగా వాదించి విజయం సాధించామని, అక్కడ జాతీయ పార్కు కోసం 100 ఎకరాలను కేటాయించామని తెలిపారు. ఎల్‌బీ నగర్ ప్రాంతంలో 424 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.ఆక్రమణల కారణంగా వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి గతంలో అనేక కాలనీలు ముంపునకు గురయ్యాయని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకే హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చామని చెప్పారు. చెరువులు, పార్కులు, కాలువలను ఆక్రమించే వారిపై హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సంకల్పం చేయాలి: కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట, జూన్ 18, (నగర నిజం) :నారాయణపేట జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. జిల్లా అంటే కేవలం అందమైన రహదారులు, భవనాలు మాత్రమే కాదని, అక్షరాస్యత, బాలల హక్కులు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు సమర్థంగా అమలు కావడం కూడా ముఖ్యమని ఆమె అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం--2006, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం--2012పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "నా భవిష్యత్తు -- నా సంకల్పం" నినాదంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఆడపిల్ల చదువుకొని, వివాహ వయస్సు వచ్చిన తర్వాతే పెళ్లి చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే లక్ష్యమని చెప్పారు.జిల్లాకు బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతంగా ఉన్న ముద్రను ప్రజల సహకారంతో తొలగించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. బాల్య వివాహాలను అడ్డుకునే బాధ్యత అందరిపైనా ఉందని, వాటిని ప్రోత్సహించినా లేదా సమాచారం దాచిపెట్టినా రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.గ్రామాల్లో చట్టంపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, ఇకపై ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లు తేలితే సంబంధిత క్షేత్రస్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ఏడాది తమ గ్రామంలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా అడ్డుకున్న సర్పంచులను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సర్పంచి పురస్కారానికి సిఫారసు చేస్తానని కలెక్టర్ ప్రకటించారు. జిల్లా విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థలు సమన్వయంతో పనిచేసి బడి మానేసిన పిల్లలను తిరిగి విద్యలోకి తీసుకురావాలని సూచించారు. ఈ ఏడాది జిల్లాలో బాల్య వివాహాల సంఖ్యను సున్నాగా ప్రకటించి రాష్ట్రంలో బాల్య వివాహాల రహిత జిల్లాగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, చట్టం అమలులోకి వచ్చి ఇరవై సంవత్సరాలు కావస్తున్నా ఇంకా కేసులు నమోదవుతుండడం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆడపిల్లలను తొందరగా వివాహం చేయాలనే తల్లిదండ్రుల ఆలోచన మారాల్సిన అవసరం ఉందన్నారు.బడి మానేసిన బాలికలకే ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని పేర్కొన్న ఎస్పీ, అలాంటి పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. నిరుపేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా కూడా బాల్య వివాహాలను తగ్గించవచ్చన్నారు.కార్యక్రమంలో బాలల సంరక్షణ సలహాదారు డేవిడ్ రాజ్ బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టంపై ప్రజాప్రతినిధులు, అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

# పెండింగ్ లో ఉన్న 10 వేల కోట్ల స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి






**జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి.**

**సంక్షేమ, గురుకులాల హాస్టల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**రౌండ్ టేబుల్ సమావేశంలో పలు డిమాండ్లపై మాట్లాడుతున్న**

**బీ.సీ చైతన్య వేదిక విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సూర్యవంశం డిమాండ్.**

తెలంగాణ : నగర నిజం జూన్ 18 గురువారం నాడు హైదరాబాద్ హబ్సిగూడ కినారా గ్రాండ్ హోటల్లో "విద్యారంగ సమస్యల పరిష్కారానికై మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో" .. కార్తీక్ అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ పాల్గొన్న సమావేశంలో.. బీ.సీ చైతన్య వేదిక విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సూర్యవంశం పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం నిధులు, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో నాణ్యమైన భోజన, పారిశుద్ధ్య లోపం కారణంగా చాలామంది ఎస్సీ, ఎస్టీ, బి.సి, దివ్యాంగ పేద విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురై హాస్పిటల్ లో చేరిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు, భద్రతా సమస్యలు, నిధుల విడుదల జాప్యం వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. సంక్షేమ, గురుకుల హాస్టల్స్ ను అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న 24 వేల ప్రభుత్వ బడుల మూసివేతను విరమించుకొని, అన్ని స్కూళ్లను ప్రస్తుత విద్యా విధానానికి అనుగుణంగా అభివృద్ధి చేసి, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి బిడ్డకు నాణ్యమైన ఉచిత విద్యను అందించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని, ఎస్సీ ఎస్టీ, బి.సి, దివ్యాంగ, పేద ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల స్కాలర్షిప్ లకు షరతులు ఎందుకు అని ప్రశ్నించారు. గొడ్డలిపెట్టుగా ఉన్న షరతులతో కూడిన జీ.వో నెంబర్ 07ను పూర్తిగా రద్దు చేయాలన్నారు, రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు తూట్లు పొడుస్తున్న రేవంత్ సర్కార్ మొద్దు నిద్రను వీడి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న పదివేల కోట్ల స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు విద్యా సమస్యలపై, పెండింగ్ లో ఉన్న పదివేల కోట్ల స్కాలర్షిప్స్ లపై గొంతు విప్పాలన్నారు. ప్రైవేటు యాజమాన్యాల ఫీజు దోపిడీకి కళ్లెం వేయాలని, ఫీజులు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలన్నారు.. ప్రతి ప్రైవేటు విద్యాసంస్థల ముందు విద్యా సంవత్సర ఫీజు పట్టికను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1,50,000 మంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నారని, వారికి చాలావరకు భవిత సెంటర్లు లేక ఐఆర్పి నియామకాలు జరగక చాలామంది దివ్యాంగ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు ప్రస్తుతానికి చాలావరకు భవిత సెంటర్లు అర కొర వసతులతోనే అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి తప్ప పక్క భవనాలు ఇప్పటికీ లేవన్నారు, ఈ దివ్యాంగ విద్యార్థులు పదవ తరగతి అయిపోగానే వీళ్లు చదువుకోవడానికి తెలంగాణ వ్యాప్తంగా ఒకే ఒక్క దివ్యాంగ జూనియర్ కళాశాల మిర్యాలగూడ లో ఉందన్నారు.. ఇంటర్మీడియట్ విద్య అయిపోయాక వీరికి ప్రభుత్వం డిగ్రీ కళాశాల లేకపోవడం దురదృష్టకరమన్నారు. దీనివల్ల చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఈ యొక్క దివ్యంగా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి స్కూల్స్, కళాశాల, యూనివర్సిటీల్లో అదనపు సెక్షన్లు మంజూరు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు.నాడు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం విద్యార్థులు, నిరుద్యోగులే ముందు వరుసలో ఉండి ఆత్మ బలిదానాలు చేసుకున్నారని గుర్తు చేశారు.. నేడు తెలంగాణ వచ్చాక కూడా స్వరాష్ట్రంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, స్కాలర్షిప్ ల కోసం ధర్నాలు చేయడం, రోడ్డెక్కి ర్యాలీలు చేసే పరిస్థితి రావడం ముమ్మాటికి మన ప్రభుత్వాల అసమర్థతనే అని దుయ్యబట్టారు.. విద్యార్థులను నిరుద్యోగులను వాడుకొని పదవులు పొందిన నాయకులు ఏసీల్లో కూర్చొని హాయిగా ఉంటే.. మా విద్యార్థులు, నిరుద్యోగులు మాత్రం ఇంకా పస్తులుండటం, రోడ్ల పైన పోలీసులతో లాఠీ దెబ్బలు తినడం, కేసులు మోయటం ఆత్మహత్యలు చేసుకోవడం ఈ ప్రభుత్వానికి న్యాయంగా అనిపిస్తుందా అని ప్రశ్నించారు.. విద్యార్థులు, నిరుద్యోగులపై ఉన్న అక్రమంగా పెట్టిన కేసులను భేషరతుగా ఎత్తివేయాలని.. వెంటనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ, రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీల క్యాంపస్ హాస్టల్లో ప్రవేశం కోసం విద్యార్థులకు అడ్డుగా ఉన్న ఏజ్ లిమిట్ ఎత్తివేయాలి, క్యాంపస్ లలో విద్యను పూర్తి చేయాలనుకునే వారికి ఏజ్ లిమిట్ అడ్డుగా ఉండడంవల్ల హాస్టల్లో ప్రవేశం లేక చాలామంది విద్యార్థులు నిరుత్సాహంగా వెనుతిరుగుతున్నారన్నారు.. కొత్తగా సీటు వచ్చిన వారి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అడ్డుగా ఉన్న ఏజ్ లిమిట్ ని ఎత్తివేసి క్యాంపస్లో చదువుకోవాలనుకుంటున్న వారికి అవకాశం కల్పించాలని కోరారు.నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు భవిష్యత్తును అంధకారంలోకి తోసేసింది.. ఇప్పటివరకు ఒత్తిడికి లోనై నలుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి పరీక్షలో లోపాలు జరగడం, లక్షలాది మంది విద్యార్థుల శ్రమ వృథా కావడం విద్యాశాఖ వైఫల్యమే.. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ కు బి.సి చైతన్య వేదిక విద్యార్థి విభాగం తరపున చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి చైతన్య వేదిక విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకిని రమేష్, వాసం రాజేష్, తదితర విద్యార్థి సంఘం ముఖ్య నాయకులు పాల్గొని ఎంఎస్ఎఫ్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మృత్యువు వెంటాడిన కుటుంబ ప్రయాణం

- **రాజీవ్ రహదారిపై ఘోర ప్రమాదం.. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి**
- **మురహరిపల్లి వద్ద జరిగిన విషాద ఘటన..**

**తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న బాలుడు**

**మేడ్చల్, జూన్ 18 (నగర నిజం):**మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షామీర్‌పేట్ మండలం, మురహరిపల్లి గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్‌కు బయలుదేరిన కుటుంబ సభ్యుల ప్రయాణం అర్ధరాత్రి వేళ మృత్యు యాత్రగా మారి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలను బలిగొంది. మరో బాలుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.మేడ్చల్ సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం, జనగాం రాజశేఖర్ తన ఫిర్యాదులో పేర్కొన్న మేరకు తాను తన అక్క జయ, ఆమె పిల్లలు నిఖిల్, లోహితతో కలిసి ఒక వాహనంలో, తన బావ చంద్రశేఖర్, అక్క రేఖ మరియు వారి పిల్లలు లోహిత్, నిహాల్‌లు మారుతి బ్రెజ్జా కారు (టూ08జీూ8300)లో జూన్ 17న గోదావరిఖని నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని అనంతరం హైదరాబాద్ వైపు ప్రయాణం కొనసాగించారు. ఈ క్రమంలో చంద్రశేఖర్



నడుపుతున్న బ్రెజ్జా కారు రాజశేఖర్ ప్రయాణిస్తున్న వాహనం కంటే సుమారు రెండు కిలోమీటర్ల ముందుగా వెళ్తోంది. జూన్ 18 తెల్లవారుజామున సుమారు 1 గంట సమయంలో మురహరిపల్లి గ్రామం సమీపంలోని రాజీవ్ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ (ు+05ు9635)ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు కారు పూర్తిగా ధ్వంసమైపోయింది.ప్రమాదం జరిగిన విషయం గమనించిన రాజశేఖర్ కుటుంబ సభ్యులు కొద్దిసేపటికే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే కారు నడుపుతున్న




చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు. కారులో చిక్కుకున్న రేఖ, లోహిత్, నిహాల్‌లను స్థానికులు, అత్యవసర సిబ్బంది సహాయంతో బయటకు తీసి 108 అంబులెన్స్‌లో ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేఖ, నిహాల్‌లను కాపాడేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చికిత్స పొందుతూ ఇద్దరూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదంలో గాయపడిన లోహిత్‌కు తొడ ఎముక విరగడంతో ప్రస్తుతం చికిత్స కొనసాగుతోంది. కొద్దిసేపటి క్రితం వరకు కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయ దర్శనం చేసుకుని ఆనందంగా ప్రయాణం సాగించిన వారు ఒక్కసారిగా మృత్యువాత పడటంతో బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. భర్త, భార్య, కుమారుడు ఒకే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది. మృతదేహాలను చూసిన కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడ్చల్ సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోందని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఒక కుటుంబం ఆనందంగా ప్రారంభించిన ప్రయాణం విషాదాంతం కావడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.





# విష్ణుపురి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

- **పట్నం మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత రాజు**
- **విష్ణుపురి కాలనీలో కౌన్సిలర్ మార్నింగ్ వాక్**

**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) :** విష్ణుపురి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత రాజు మార్నింగ్ వాక్ లో భాగంగా గురువా రం విష్ణుపురి కాలనీని సందర్శించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు మరియు ఎలక్ట్రికల్ 3-ఫేజ్ లైన్ సమస్యల గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. భారత్ గార్డెన్, గాంధీనగర్ ప్రాంతాల నుండి వచ్చే మురుగు నీటిని విష్ణుపురి కాలనీలోకి మళ్లించడం వల్ల కాలనీలో చెరువులా నీరు



నిలిచిపోతుందని తెలిపారు. దీనివల్ల దోమలు, పందులు పెరిగి, దుర్వాసన వ్యాపించి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని విన్నవించారు. ఇట్టి సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు కౌన్సిలర్ కు వివరించారు. అలాగే 3-ఫేజ్ విద్యుత్ లైన్ మరియు స్ట్రీట్ లైట్ల సమస్యలను కూడా ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కౌన్సిలర్ జెర్కోని మమత రాజు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విష్ణుపురి కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. కాలనీ వాసుల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని చెప్పారు. కాలనీ వాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంద సుధాకర్, కాలనీవా సులు యు.మహేందర్, లింగమయ్య, టి.గణేష్, సేవ్యనాయక్, ఎ.రాజు, ఎస్.కుమార్, బాలకృష్ణపాల్గొన్నారు.

# రైతు సదస్సును జయప్రధం చేయండి.

- **రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కూర వెంకటయ్యా**



**కొడంగల్ జూన్ 18 నగర నిజం ప్రతినిధి:** మహాజన రైతు సమాఖ్య ఆధ్వర్యంలో జూలై మొదటి వారంలో "రైతు సదస్సు"జరుగుతుంది . ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మహాజన రైతు సమాఖ్య గౌరవాధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ గారు హాజరవుతున్నారు. ఈ సదస్సులో రైతు భరోసా, రైతు భీమా ,రైతు రుణమాఫీ ,మరియు నాణ్యమైన విత్తనాల పంపిణీ ,సమయానికి నాణ్యమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచే అంశాలపై చర్చించడం జరుగుతుంది. మరియు రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర చెల్లించడం గురించి, పండించిన పంటను మార్కెట్లో అమ్ముకోవడానికి వచ్చినప్పుడు గోడౌన్ల సౌకర్యం కల్పించుట గురించి తదితర సమస్యలపై చర్చించడం జరుగుతుంది. కావున కొడంగల్ నియోజకవర్గం లోని రైతులందరూ ఈ సదస్సుకు హాజరై రైతుల యొక్క సమస్యలను గురించి చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తూ ప్రభుత్వానికి వినతి పత్రములు అందజేయవలసి ఉంటుంది కాబట్టి రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ యొక్క సమస్యలను సదస్సులో తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఎల్లంపేట్ గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు

- **గ్రామంలో వెలుగులు నింపేందుకు చర్యలు: కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్**



**మేడ్చల్, జూన్ 18 (నగర నిజం):**ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని ఎల్లంపేట్ గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు వీధి దీపాల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్ తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు మరియు అవసరమైన ప్రాంతాల్లో దశలవారీగా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా, భద్రతతో పాటు గ్రామంలో మెరుగైన వెలుతురు ఉండేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఎల్లంపేట్ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్ తెలిపారు. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**రాయికల్ జూన్ 18,(నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామ పంచాయతీ పరిధిలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాలు నేర్పిస్తూ విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురం లక్ష్మీ గంగాధర్, ఉప సర్పంచ్ తాలూక రాజేశం, కార్యదర్శి కళ్యాణ్, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు.

# ఉపసర్పంచ్ ల ఫోరం మండల కార్యవర్గం ఎన్నిక

- **అధ్యక్షులుగా పందుగుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా లింగం గౌడ్**

**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం )** : మంచాల మండల కేంద్రంలోని దండేద్కర్ సర్పంచ్ ఫంక్షన్ హాల్లో ఉపసర్పంచ్ ల ఫోరం మండల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఉపసర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ ల ఫోరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పందుగుల యాదగిరి ( రంగాపూర్ ) అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పందుగుల లింగం గౌడ్ ( మంచాల ), ఉపాధ్యక్షులుగా యాట రమేష్ ( ఆగపల్లి ), కోశాధికారిగా బియ్యని ప్రభావతి సతీష్ ( జాపాల ), సంయుక్త కార్యదర్శిగా గొడుగు శ్రీకాంత్ ( అస్మత్ పూర్ ), కార్యవర్గ సభ్యులుగా బొడ్డు నాగరాజు ( లోయపల్లి ), హరిప్రసాద్ ( ఎల్లమ్మతండా ), రమేష్ ( బండలేమూర్ ), తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ... ఉపసర్పంచ్ ల చెక్ పవర్ తొలగించారంటూ సామాజిక మాధ్యమాలు,




మరియు కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేస్తానని చెప్పారు. ఉపసర్పంచ్ ల సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధి, ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. నాకు సహకరించిన ఉపసర్పంచ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా కమిటీ సభ్యులు, తదితరులు అధ్యక్షులుగా ఎన్నికైన యాదగిరి, కమిటీ సభ్యులను పూలమాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



# మానోహరాబాద్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మాణ ప్రాంతాల సంయుక్త పరిశీలన

- **డబ్లింగ్ పనుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మార్గాలపై అధికారుల చర్చ**
- **ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయం**
- **రైల్వే, పోలీసు, నిర్మాణ సంస్థల సమన్వయంతో పనులు వేగవంతం**



మెదక్ బ్యూరో: నగర నిజం :మెదక్ జిల్లా మానోహరాబాద్ మండలంలో కొనసాగుతు న్న మెద్చల్-అక్కన్నపేట-ముద్ఖేడ్ రైల్వే డబ్లింగ్ పనుల నేపథ్యంలో ప్రతిపాదిత మానోహరాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జ (ఆర్‌ఓబీ), లింగారెడ్డిపేట రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మాణ ప్రాంతాలను అధికారులు




సంయుక్తంగా పరిశీలించారు.బ్రిడ్జ్ నిర్మాణ పనుల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను గుర్తించి, వాటిపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ప్రజలకు అసౌకర్యం కలగకు ండా అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పరిశీలనలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ నవ్యశ్రీ, మానోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది, కేఎంసీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. రైల్వే డబ్లింగ్ పనులు సజావుగా సాగేందుకు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.


# క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం-డాక్టర్ రాజేష్ గౌడ్



**జూన్ 18,(నగర నిజం ప్రతినిధి)**మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం యశోద హాస్పిటల్స్ఆధ్వర్యంలోనిర్వహించిన క్యాన్సర్ వ్యాధి చికిత్స మరియు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులికు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్‌ను చివరి దశలో గుర్తిస్తుండటం వల్ల చికిత్స చేయడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం,స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు.పొగ తాగడం, మద్యం సేవించడం,అనారోగ్య ఆహార అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలని తెలిపారు.ఆరోగ్యకరమైన జీవనశైలి,సరైన పోషకాహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాన్ని తగ్గించుకోవచ్చని అవగాహన కల్పించారు.యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో పలువురు వైద్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.చివర్లో సందేహాలకు వైద్యులు సమాధానాలు ఇచ్చారు.

# గుండ్లపోచంపల్లి పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- **చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల నేపథ్యంలో పలు ప్రాంతాలకు అంతరాయం**




**మేడ్చల్, జూన్ 18 (నగర నిజం):** గుండ్లపోచంపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ నైబర్‌వుడ్ ఫీడర్, 11 కేవీ లక్ష్మీనగర్ ఫీడర్‌లలో చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూన్ 19 (శుక్రవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.విద్యుత్ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 11 కేవీ నైబర్‌వుడ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ ఫీడర్ పరిధిలోని ట్రైడెంట్ ప్రాపర్టీస్, ఊర్జితాస్ విల్లాస్-1, నైబర్‌వుడ్ విల్లాస్, ఏజీ సైట్ కాలనీ, శ్రీకృష్ణ అపార్ట్‌మెంట్స్, ఎస్సీ కాలనీ ప్రాంతాలు ప్రభావితమవుతాయి.అదేవిధంగా 11 కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. లక్ష్మీనగర్, మాణిక్ రెడ్డి నగర్, ఊర్జితాస్ విల్లాస్-2, 3, సంజనా అపార్ట్‌మెంట్స్, ప్రైమస్ ఎప్సిలాన్స్, ప్రెస్టీజ్ గ్రీన్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉండనుంది.అత్యవసర నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు ఈ విద్యుత్ అంతరాయం అవసరమని అధికారులు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని గుండ్లపోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ కే. విజయ్ కుమార్ కోరారు.

# జీతాలు లేక అవస్థలు.. మున్సిపల్ కార్మికుల గోడు

- **సమస్యల పరిష్కారానికి సీఐటీయూ వినతిపత్రం**



**మేడ్చల్, జూన్ 18 (నగర నిజం):** ఎల్లంపేట్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, ఉద్యోగ భద్రతా సమస్యలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు మే నెల జీతాలు ఇప్పటివరకు చెల్లించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జూన్ నెల సగానికి పైగా గడిచిపోయినా వేతనాలు అందకపోవడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ముఖ్యంగా జూన్ నెలలో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పిల్లల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి కొనుగోలు కోసం భారీ ఖర్చులు చేయాల్సి వస్తోందని, వేతనాలు అందకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికులు పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వారికి సరైన గుర్తింపు, భద్రత, సంక్షేమం కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ.26 వేల రూపాయలు చెల్లించాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే ఇందిరమ్మ గృహాల కేటాయింపులో మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులకు అందించాల్సిన యూనిఫాంలు, సబ్బులు, షాంపూలు, చెప్పులు, బ్లౌజులు, జాడుకట్టలు, షూస్, టార్చ్‌లైట్లు, హెల్మెట్లు వంటి భద్రతా సామగ్రి సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు అవసరమైన అన్ని రక్షణ పరికరాలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులకు రూ.60 లక్షల బీమా పథకాన్ని అమలు చేయాలని, విధి నిర్వహణలో ప్రమాదాలు లేదా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. అలాగే 60 సంవత్సరాలు పూర్తైన కార్మికులను విధుల నుంచి తొలగించే పరిస్థితి వస్తే వారికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ అధికారులు కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న మే నెల వేతనాలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను వారం రోజుల వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను ఉన్నతాధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మండల ఉపాధ్యక్షుడు డి. నరసింగరావు, మున్సిపల్ కార్మికులు సత్యనారాయణ, నర్సమ్మ, లక్ష్మి, రేణుక, రత్నం తదితరులు పాల్గొని కార్మికుల సమస్యల పరిష్కారానికి గళమెత్తారు. అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు.

# ఆదర్శ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ

- **రాష్ట్ర ప్రథమ ర్యాంకర్‌కు రూ.10 వేల నగదు బహుమతి**



**మల్లాపూర్ జూన్ 18, (నగర నిజం)** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని టీ.జీ.ఎం.ఎస్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎం. భూమేష్, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమరెడ్డి విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని మానాల రేవతిని అభినందిస్తూ సర్పంచ్ లక్ష్మణ్ రూ.5 వేలు, ఉపసర్పంచ్ సోమరెడ్డి రూ.5 వేలు కలిపి రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ముష్కరి రమేష్, భుక్యా శేఖర్, ముత్యాల గంగారాజం, అల్లె లత, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి, ఇస్లావత్ తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) :** అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి ( ఈఆర్ఓ ) ఆర్డీవో వై.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఇబ్రహీంపట్నం వై.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యాంశాలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫాం, మ్యాపింగ్ మరియు మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను, తదితర అంశాలపై వివరంగా చర్చించారు. అదేవిధంగా, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు)ను నియమించి మరియు వారి ద్వారా ఓటరు జాబితా పరిశీలనలో సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేయగా, వాటిని నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల నమోదు అధికారి తెలిపారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- **మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి**



**మహేశ్వరం జూన్ 18 (నగరనిజం)** :నేడు (శుక్రవారం) విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చెట్ల కొమ్మల తొలగించడం కోసం ఇమామ్ గూడ బ్రిడ్జి సనోదా విల్లాస్, రాంకీ విల్లాస్, కావూరి హిల్స్, సిగ్నేచర్ విల్లాస్, ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పిస్తా హౌస్, ఎలిమెంట్స్, ప్రజయ్ విల్లాస్, ఈఐపీఎల్ హాల్, మ్యాక్ ప్రాజెక్ట్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సమాజ శ్రేయస్సు కోసం జీవించే వారే నిజమైన ధన్యులు

- **ప్రత్యామ్నాయ సేవా కార్యక్రమాలు అభినందనీయం**
- **విద్యాభివృద్ధికి రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
- **ఇంజాపూర్ పాఠశాలలో సరస్వతీమాత విగ్రహం ఆవిష్కరణ**



**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం )** : సమాజ శ్రేయస్సు కోసం జీవించే వారు నిజమైన ధన్యజీవులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ తుర్కయంజాల్ డివిజన్ ఇంజాపూర్ కు చెందిన బొక్క భూపాల్ రెడ్డి అనే వ్యక్తి తన 83వ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సరస్వతీమాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. భూపాల్ రెడ్డి పాఠశాలకిచ్చిన యూనిఫాం, పుస్తకాలు, ప్లేట్లు, ఇతర వస్తువులను విద్యార్థులకు అందజేశారు. భూపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భూపాల్ రెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి, మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. పిల్లల భవిష్యత్ కోసం భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. సమాజంలో సేవా దృక్పథం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. తమకున్నదానిలో కొంత ఇతరులకు పంచినప్పుడే ఉన్నతమైన సమాజం నిర్మితమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సరికొత్త విధానాలతో భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నట్లు చెప్పారు. భూపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని మరికొంతమంది దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న సినిమా పెద్ద సందేశం!!







**రాయికల్ జూన్ 18 , (నగర నిజం)** ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పురాణం దినేష్ ,వేణీరావు లు హీరోహీరోయిన్ లుగా నటించిన చిన్న సినిమా నేటి యువతకు పెద్ద సందేశాన్ని ఇస్తుంది. ఆహా ఓటిటి లో గురువారం విడుదలైన ధైర్యే సాహసే అమృతలిఅనే చిన్న సినిమా నేటి యువతకు సందేశాత్మకంగా నిలుస్తుందని, రాయికల్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు. భయం ఉన్నవారు ప్రేమించవద్దని.ప్రేమిస్తే పెళ్ళి చేసుకుని ఒకటవ్వాలనీ,ఎదిగిన పిల్లలతో తల్లిదండ్రులు స్నేహంగా ఉండాలనే విషయాన్ని ఇరవై నిమిషాల నిడివి గల సినిమా ద్వారా దర్శకులు, దినేష్ కౌశిక అందజేశారు .ప్రేమించిన యువతికి కుజదోషం, పెళ్లి గండం ఉందని తెలుసుకున్న యువకుడు ఆ అమ్మాయికీ మొదట్లో దూరం గా జరిగిన తిరిగి ఇలాంటివి మూధనమ్మకాలు అని తెలుసుకుని, ప్రేమించిన యువతిని ధైర్యంగా పెళ్లాడాలని నిర్ణయం తీసుకుంటారు.మంచి సందేశంతో మొదటి సినిమా తీసిన దినేష్ కౌశిక ను తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అభినందించారు.మరేన్నో ప్రయోజనాత్మక సినిమాలు తీయాలని సూచించారు.

# 64 రోజులుగా నిరంతర చలివేంద్రం... ప్రజాసేవలో మరో మైలురాయి







● బి ఆర్ స్ సీనియర్ నాయకులు జాలింగం రాకేష్

**కుత్బుల్లాపూర్, 18 జూన్ (నగర నిజం ప్రతినిధి):** మండుతున్న ఎండల నేపథ్యంలో దాహంతో అలమటించే ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాలింగం రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం గత 64 రోజులుగా నిరంతరంగా కొనసాగుతూ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ ఈ సేవా కార్యక్రమం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి రోజు వందలాది మంది ఈ చలివేంద్రం ద్వారా ఉపశమనం పొందుతున్నారు. "దాహార్తిని తీర్చడం కన్నా గొప్ప దానం లేదు" అనే సంకల్పంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమం సమాజంలో సేవాభావాన్ని చాటుతోంది. ప్రజల అవసరాలను గుర్తించి ఎలాంటి ఆటంకం లేకుండా 64 రోజులుగా సేవలను అందించడం విశేషమని స్థానికులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా జాలింగం రాకేష్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎండాకాలం ముగిసే వరకు చలివేంద్రం సేవలను కొనసాగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి స్ఫూర్తిగా నిలిచి, సమాజంలో మానవతా విలువలను మరింత పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు.

## జక్కర్త రాములు కుటుంబానికి అండగా ఉంటాం

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం



**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) :** జక్కర్త రాములు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం అన్నారు. యాచారం మండలం నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన రాములు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం మేడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ చేశారు. రాములు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాన్ని మానవతా వాదులు ఆదుకోవాలన్నారు. రాములు కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఆడాల శ్రీకాంత్, ఎరుకలి జ్యోతి కృష్ణ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి బాలరాజ్, రమేష్, సురేష్, మధుకర్, ఆడాల శివ, పృధ్వీరాజ్, యాదయ్య, బాలు, బెత జంగయ్య, సంగేమ్ మల్లేశ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ 3వ బెటాలియన్ ఇబ్రహీంపట్నంలో వేలం పాట

**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) :** పోలీసు శాఖ 3వ బెటాలియన్ టీజీఎస్పీ ఇబ్రహీంపట్నంలో నిరూపయోగమైన వస్తువులపై వేలం పాట నిర్వహిస్తున్నట్లు 3వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ఉదయం 11 గంటలకు 3వ బెటాలియన్ ఇబ్రహీంపట్నంలో నిరూపయోగమైన వస్తువులపై వేలం పాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిరూపయోగమైన టైర్లు, ట్యూబులు, పాత బ్యాటరీలు, పాత స్పేర్ పార్ట్స్, ఐరన్ టూల్స్, నిరూపయోగమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర వివిధ వివిధ పదార్థాలు వేలం పాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున ఆసక్తి కలిగినవారు ఈ వేలం పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. వేలంలో పాల్గొనదలచిన వారు చెల్లుబాటు అయ్యే ఐడీలను వెంట తీసుకురావాలని కోరారు. వస్తువులు ఉన్నది ఉన్నట్లుగా సరైన పద్ధతిలో అమ్మబడునని తెలిపారు. వేలం గెలుచుకున్న వారు చెల్లింపులు వెంటనే చేయవలెనని అన్నారు. అవసరమైతే వేలాన్ని రద్దు చేయడం లేదా వాయిదా వేసే అధికారం కమాండెంట్ కు ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఇట్టి వేలం పాటలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇతర వివరాలకు 8712657324 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కమండెంట్ జమీల్ పాషా సూచించారు.

## మెట్‌పల్లి మండలంలో డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు



**మెట్‌పల్లి జూన్ 18, (నగర నిజం)** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వెక్టర్ జనిత వ్యాధుల నివారణపై వైద్య, పంచాయతీ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. మండల వైద్యాధికారి డా. అల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.
ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వివిధ శాఖల సమన్వయంతో మండలాన్ని వ్యాధి రహితంగా ఉంచేందుకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని పనికిరాకుండా చేస్తున్న ఎర్రమట్టి మాఫియా





● ఎర్రమట్టికి సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు

● చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ మీడియాకు వివరణ

**జూన్ 18,(నగర నిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ లోని పెద్దగొప్లపూర్ శివారు లోని 87 సర్వేనెంబర్ లో 55 ఎకరాల ప్రభుత్వ భూమిలో పట్టపగలు ఎర్రమట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రతిరోజు హిటాచి తో మట్టిని తవ్వుతు ఒక బెంజ్ టిప్పర్ కు 3000 నుంచి 5000 వరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ భూమిని యదేచ్ఛగా అక్రమార్కులు కొల్లగొడుతున్న అధికారులు చూసిచూడనట్టుగా ఉంటున్నారనే ఆరోపణలు దేవరకద్ర మున్సిపాలిటీలో వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమిని పనికి రాకుండా చేస్తున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక తాసిల్దార్ మమ్మద్ అర్షద్ ను వివరణ కోరాగా తాసిల్దార్ ఆఫీస్ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు మీ ద్వారా మట్టి తరలిస్తున్న విషయం తెలిసింది కావున వెంటనే చర్యలు తీసుకుంటామని మీడియా కు తెలిపారు.

## గ్లోబల్ సౌత్ గొంతుకగా భారత్‌కు గుర్తింపు

**ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటి**

**వాతావరణ లక్ష్యాల్లో కీలక పాత్ర**

**స్వతంత్ర విదేశాంగ విధానంతో ప్రత్యేకత**

ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక, రాజకీయ నిర్ణయాలపై పశ్చిమ దేశాలదే పైచేయి ఉండేది. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. జీ7లో సభ్యదేశం కాకపోయినా.. భారత్‌కు ప్రతి ఏడాది ప్రత్యేక ఆహ్వానం అందడం వెనుక ఇదే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రభావం పెరగడంతో జీ7 దేశాలు కూడా మనదేశ అభిప్రాయాన్ని విస్మరించలేని పరిస్థితి ఏర్పడింది. అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ కలిసి జీ7 కూటమిగా ఉన్నాయి. ఈ దేశాలే ప్రపంచంలోని సంపన్న ఆర్థిక వ్యవస్థలుగా గుర్తింపు పొందాయి. అయితే వాతావరణ మార్పులు, ఆర్థిక సంక్షోభాలు, భద్రతా సవాళ్లు, సరఫరా వ్యవస్థల వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకునే సమయంలో భారత్‌ను కూడా చర్చల్లో భాగస్వామి చేస్తున్నాయి. గ్లోబల్ సౌత్‌కు భారత్ గొంతుక ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు అంతర్జాతీయ వేదికలపై తగిన స్థాయిలో ప్రతిబింబించడం లేదనే భావన చాలాకాలంగా ఉంది. ఈ దేశాల తరఫున బలంగా మాట్లాడుతున్న దేశంగా భారత్ ఎదిగింది.

## భాస్కర ఫార్మసీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ క్లినిక్ డే.



**మొయినాబాద్, జూన్ 17 (నగర నిజం):** ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు ఫార్మా రంగంలో నూతన టెక్నాలజీతో కొత్త ఔషధ మందులను కనుగొనేందుకు ప్రయోగాలను నిర్వహించాలని భారత క్లినికల్ రీసెర్చ్ సంఘం ప్రతినిధి డాక్టర్ తుపాకుల సురేష్ పేర్కొన్నారు గురువారము మండల పరిధిలోని అండాపూర్ చౌరస్తాలో గల భాస్కర ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ క్లినికల్ డే ను ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం కళాశాల కార్యదర్శి జెవి కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ తుపాకుల సురేష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ దేశ విదేశాలలో నేడు మందులు అనేటివి నిత్యవసర ంగా వాడుతున్నారని తెలిపారు వాటిని కనుకునేందుకు నూతన వరవడితో కొత్త ఔషధాలను కనిపెట్టే విధంగా విద్యార్థులు ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయగా ముఖ్య అతిథిని ఘనంగా ఫార్మసి కళాశాల ద్వారా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రవి ప్రొఫెసర్ గీత కళాశాల డైరెక్టర్ డాక్టర్ సంజయ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు కిషోర్ బాబు ఉదయ్ చంద్రిక సుష్మిత మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ పాటించాలి

● మండల సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి, కాశీంబౌలి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్ మాడి రాజేందర్ రెడ్డి




**మొయినాబాద్, జూన్ 18 (నగర నిజం):** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ చైర్మన సభ్యులను ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించాలని మండల సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి, కాశీంబౌలి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్ మాడి రాజేందర్రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కాశీంబౌలిలో అర్హులైన పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు కమిటీ చైర్మన్, సభ్యులతో ప్రభుత్వ నిధులతో నిర్మించుకున్న ఇండ్ల ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భీమ్భరత్ పాటు నాయకులు పాల్గొని ప్రారంభించారన్నారు. కానీ గ్రామంలో ఉన్న సర్పంచ్, కమిటీ చైర్మన్ సభ్యులకు ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోనే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు కమిటీ చైర్మన్ను ఏర్పాటు చేశారన్నారు. అలాంటి చైర్మన్ను ఇందిరమ్మ ఇండ్లు కమిటీలో లబ్ధిదారులను ఎంపిక చేసిన చైర్మన్ను పక్కన పెట్టడం ఎంత వరకు సమంజసం అని ఆరోపించారు. గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్ల ప్రారంభోత్సంలో కనీసం చైర్మన్, సర్పంచ్లను ఆహ్వానించాలని అన్నారు. ప్రోటోకాల్ను పాటిస్తే అందరికి సంతోషమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు శివ, వెంకటేష్, గ్రామస్తులు విజయేందర్రెడ్డి, మాడి మోహన్రెడ్డి, సామ భూపాల్రెడ్డి, సాయిరెడ్డి, చంద్రయ్య, సత్యనారాయణ, మైపాల్రెడ్డి, జంగయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి ఓటు హక్కుకు బంగం కలగవద్దు చేవెళ్ల ఆర్డీవో పార్థసారథిరెడ్డి

● మొయినాబాద్ రైతు వేధికలో సమగ్ర సవరణ సర్వే సమావేశం




**మొయినాబాద్, జూన్ 18 (నగర నిజం):** ప్రతి ఒక్క ఓటర్ల సమగ్ర సవరణ సర్వే ఎస్ఐఆర్లో ఏ ఒక్క పౌరుడు తమ ఓటు హక్కును కొల్పోకుండా జాగ్రత్తగా చూడాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల రైతు వేధికలో తహసీల్దార్ గౌతమ్కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బిఎల్వో, సూపర్వైజర్లకు శిక్షన సమగ్ర సర్వే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్డీవో పార్థసారథిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎస్ఐర్తో హక్కులకు బంగం కలగవద్దు అని సూచించారు. ఎస్ఐఆర్లో ఏ ఒక్క పౌరుడు తమ హక్కును కొల్పోకుండా చూడాలన్నారు. ఈ నెల 25 నుంచి సర్వే ప్రారంభం అవుతుందని బిఎల్వో సూపర్వైజర్లకు అప్పగించిన పని కార్యక్రమాలను సమర్ధవంతంగా పూర్తి చేయాలని సూచించారు. 2002లో విడుదల చేసిన ఓటరు లిస్టు ఆధారంగా పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. సర్వే సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేయాలని తెలిపారు. సక్రమంగా బిఎల్వోలు సమగ్ర సవరణ సర్వేను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ గౌతమ్కుమార్, రెవెన్యూ ఆర్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

## పోలీసు శాఖ 3వ బెటాలియన్ ఇబ్రహీంపట్నంలో నిరూపయోగమైన వస్తువులపై వేలం పాట

**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) :** పోలీసు శాఖ 3వ బెటాలియన్ టీజీఎస్పీ ఇబ్రహీంపట్నంలో నిరూపయోగమైన వస్తువులపై వేలం పాట నిర్వహిస్తున్నట్లు 3వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ఉదయం 11 గంటలకు 3వ బెటాలియన్ ఇబ్రహీంపట్నంలో నిరూపయోగమైన వస్తువులపై వేలం పాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిరూపయోగమైన టైర్లు, ట్యూబులు, పాత బ్యాటరీలు, పాత స్పేర్ పార్ట్స్, ఐరన్ టూల్స్, నిరూపయోగమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర వివిధ వివిధ పదార్థాలు వేలం పాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున ఆసక్తి కలిగినవారు ఈ వేలం పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. వేలంలో పాల్గొనదలచిన వారు చెల్లుబాటు అయ్యే ఐడీలను వెంట తీసుకురావాలని కోరారు. వస్తువులు ఉన్నది ఉన్నట్లుగా సరైన పద్ధతిలో అమ్మబడునని తెలిపారు. వేలం గెలుచుకున్న వారు చెల్లింపులు వెంటనే చేయవలెనని అన్నారు. అవసరమైతే వేలాన్ని రద్దు చేయడం లేదా వాయిదా వేసే అధికారం కమాండెంట్ కు ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఇట్టి వేలం పాటలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇతర వివరాలకు 8712657324 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కమండెంట్ జమీల్ పాషా సూచించారు.

## 'సూపర్ ఎల్నినో'.. ప్రమాదకర కరవు రానుందా?



**హైద్రాబాద్ జూన్ 18 :**ఇప్పటికే దేశంలో ప్రవేశించిన ఎల్నినో మరింత ప్రమాదకరంగా మారనుంది. ఇది వింటర్ నాటికి సూపర్ ఎల్నినోగా మారే ఛాన్స్ 63% ఉందని నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫెరిక్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. దీంతో నైరుతి, ఈశాన్య రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని, తీవ్ర కరవు ఏర్పడుతుందని IMD నిపుణులు వెల్లడించారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2౦ డిగ్రీలకు చేరుకోవడాన్ని సూపర్ ఎల్నినో అంటారు.

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**మేడిపల్లి :జూన్ 18(నగర నిజం ):**జూన్ 21 వ తేదీన నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అందించాలని ప్రభుత్వం నిర్ణయంనీట్ రాసే విద్యార్థులకు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి కి ఆదేశాలు..

## ఘనంగా కొలను శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హైద్రాబాద్(బాలాపూర్ )జూన్ 18:** బిజెపి సీనియర్ నాయకులు బిజెపి తెలంగాణ రాష్ట్ర కో ఆప్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు బాలాపూర్ లోని తన నివాసంలో ఘనంగా జరిగాయి ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన ఈ వేడుకలకు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు హాజరై శంకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .


## పోటీ తత్వంతో విద్యను అభ్యసించి ప్రతిభవంతులుగా మారాలి

- ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించిన సర్పంచ్ మునుగపాటి నవీన్



**మహేశ్వరం జూన్ 18, (నగరనిజం) :** పోటీ తత్వంతో విద్యను అభ్యసించి ప్రతిభవంతులుగా మారాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ సూచించారు. జడ్.పి.హెచ్.ఎస్ మహేశ్వరం పాఠశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఉత్తమ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పదవ తరగతితో పాటు ఇంటర్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తం ఫలితాలు సాధించి వారి తల్లిదండ్రులతోపాటు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్. పంచాయతీ కార్యదర్శి సుజాత. వార్డు మెంబర్లు ఆకుల వీరబాబు, కాకి పరమేష్, నాయకులు ఆవుల కాడ శ్రీశైలం. కౌకుంట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల పబ్లిక్ స్కూల్‌పై సమగ్ర విచారణ జరపాలి





- ఆరుట్ల గ్రామ బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**ఇబ్రహీంపట్నం, జూన్ 18 ( నగరనిజం ) :** తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు గురువారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ మానుపాటి శోభ కుమార్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వా ఆఫీషల్ మీటింగులో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదిక మీద ఎలా వుంటారని ప్రస్తావించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.12 కోట్ల వ్యయం జరిగిన నేపథ్యంలో ఆ ఖర్చుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే అసమర్థత కారణంగానే ముఖ్యమంత్రి ఆరుట్ల గ్రామానికి ప్రత్యేక నిధులు ప్రకటించలేదని ఆరోపించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఆరుట్ల గ్రామానికి చెందిన విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తూ అడ్మిషన్లు కల్పించాలని, మండలానికి చెందిన విద్యార్థులకు తగిన అవకాశాలు ఇవ్వాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరుట్ల గ్రామంలోని విద్యాసంస్థలను పట్టించుకునే పరిస్థితి లేదని, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషితోనే గ్రామంలో విద్యారంగం అభివృద్ధి చెందిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గర్ల్స్ హైస్కూల్ భవనం, బాలుర హైస్కూల్ భవనం, మోడల్ స్కూల్ తదితర విద్యాసంస్థల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఆరుట్ల గ్రామంలో స్కూల్ గదులు లేవని చెప్పడం ఆశ్చర్యకరమని, గతంలో ఈ పాఠశాలల్లో సుమారు 1200 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేశారని గుర్తు చేశారు. స్కూల్ అభివృద్ధికి ప్రధాన కారణం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అని అన్నారు. ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానుపాటి శోభ కుమార్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి గ్రామానికి వచ్చిన సందర్భంలో గ్రామ సమస్యలపై మెమోరాండం అందించేందుకు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గ్రామ సర్పంచ్ అయినప్పటికీ తగిన గౌరవం లభించడం లేదని అన్నారు. గ్రామానికి రోజుకు 9 లక్షల లీటర్ల తాగునీరు అవసరం కాగా ప్రస్తుతం 2 నుంచి 3 లక్షల లీటర్ల వరకు మాత్రమే సరఫరా అవుతోందని తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రికి ప్రత్యేక మెమోరాండం అందజేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాము, పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల కృష్ణ, నూతనగంటి శేఖర్, ఎం.డి.జానీపాషా, చిందం రఘుపతి, చిందం జంగయ్య, మంకు వినోద్, రావుల జంగయ్య, మాడుగుల బాలమణి, మొర్రి పద్మ, ఐలయ్య, ఎం.డి.సద్దాం, బర్మల వెంకటేష్, శివకుమార్, ఆమంచ రంజిత్, బైకని మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌బీ నగర్‌తో ప్రత్యేక అనుబంధం.. అభివృద్ధే నా లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి





- గుర్రంగూడ వనమహోత్సవంలో భావోద్వేగ వ్యాఖ్యలు

**హైదరాబాద్, జూన్ 18 (నగర నిజం):** ఎల్‌బీ నగర్ నియోజకవర్గంతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ జీవితంలో క్లిష్ట పరిస్థితుల్లో ఎల్‌బీ నగర్ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు అందించిన మద్దతును ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. గుర్రంగూడలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2018 ఎన్నికల్లో కొడంగల్‌లో ఓటమి అనంతరం తన రాజకీయ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమైనప్పటికీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తనపై విశ్వాసం ఉంచి మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. ఆ ఎన్నికల్లో ఎల్‌బీ నగర్ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించి తనకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల పోరాటం, ప్రజల ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో ప్రజా పాలన సాధ్యమైందని సీఎం అన్నారు. గతంలో పదవుల కోసం పార్టీని వీడిన నాయకులను పరోక్షంగా విమర్శిస్తూ, కష్టకాలంలో కాంగ్రెస్ జెండాను వదలని కార్యకర్తలను అభినందించారు. ఎల్‌బీ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని, తనకు అండగా నిలిచిన ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు ఉచిత కుట్టు శిక్షణ





- జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం

**ఎల్బీనగర్, జూన్ 18 (నగర నిజం):** చైతన్యపురి డివిజన్ న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు సహకారం అందిస్తున్న జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలరని చెప్పారు. ఉచిత కుట్టు శిక్షణ పొందాలనుకునే మహిళలు ట్రస్ట్‌ను సంప్రదించవచ్చని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు, త్రివేది, శోభా రాణి, నాగలక్ష్మి, శివప్రకాష్, విశ్వప్రేమ్, జయశ్రీ, అర్చన, అనురాధ, కవిత, తస్లీమ్, సౌమ్య, శివబిందు, మంగ తదితరులు పాల్గొన్నారు.






# మారమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి 15 వేల విరాళం దాతలు వీరమల్ల కవిత, లక్ష్మణ్ గౌడ్ సేవలు అభినందనీయం: గ్రామ పెద్దలు



వలిగొండ జూన్18( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఉన్న శ్రీ మారమ్మ తల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు వీరమల్ల కవిత -- లక్ష్మణ్ గౌడ్ దంపతులు రూ.15,000 విరాళంగా అందించి ఆలయానికి రంగులు వేయిస్తున్నారు. వారి సేవాభావం, భక్తి, గ్రామ దేవాలయ అభివృద్ధి పట్ల చూపుతున్న అంకితభావం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటోంది.
ఈ సందర్భంగా వేములకొండ శివాలయ కమిటీ చైర్మన్ వెల్లంకి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రామ దేవాలయ అభివృద్ధికి ముందుకొచ్చి విరాళం అందించిన వీరమల్ల కవిత -- లక్ష్మణ్ గౌడ్ దంపతులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. మారమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం" అన్నారు.సీనియర్ నాయకులు కాపర్తి శంకరయ్య మాట్లాడుతూ, "దేవాలయ అభివృద్ధి కోసం గ్రామంపై ప్రేమతో విరాళం అందించడం ఎంతో గొప్ప విషయం. ఇలాంటి దాతల సహకారంతో గ్రామ ఆధ్యాత్మిక సంపద మరింత అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పులిపలుపుల రాములు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎస్.కె. రసూల్, గాజుల మల్లేశం, కాడిగల్ల లింగయ్య, కట్ట రమేష్, అరూరు రాములు, అరూరు అంజయ్య తదితరులు పాల్గొని దాతలను అభినందించారు. వేములకొండ గ్రామ ప్రజల తరఫున వీరమల్ల కవిత  లక్ష్మణ్ గౌడ్ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల కష్టాలు పట్టించుకోండి.. వెంటనే బస్సు సౌకర్యం కల్పించండి

**వలిగొండ -- సుంకిశాల -- గోలిగూడెం -- పులిగిల్ల -- కాటేపల్లి మీదుగా భువనగిరి, ఉప్పల్‌కు బస్సు నడపాలని ఎమ్మెల్యేకు వినతి**



వలిగొండ, జూన్ 18( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం నుంచి సుంకిశాల, గోలిగూడెం, పులిగిల్ల, కాటేపల్లి గ్రామాల మీదుగా భువనగిరి, ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సుంకిశాల గ్రామానికి చెందిన రాగీరు అరుణ మల్లేష్ గౌడ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కావడంతో ఈ గ్రామాల నుంచి వలిగొండ మండల కేంద్రానికి వెళ్లి చదువుకునే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేక విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో వలిగొండ నుంచి యాదగిరిగుట్ట వరకు నడిచిన బస్సును పునరుద్ధరించడంతో పాటు సుంకిశాల, గోలిగూడెం, పులిగిల్ల, కాటేపల్లి గ్రామాలమీదుగా భువనగిరి, ఉప్పల్ వరకు కొత్త బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.విశాలమైన బీటీ రోడ్డు అందుబాటులో ఉన్నప్పటికీ బస్సులు లేక ప్రజలు వైద్యం, విద్య, ప్రభుత్వ కార్యాలయాలు, నిత్యావసర పనుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు."రోడ్డు ఉంది.. ప్రయాణికులు ఉన్నారు.. కానీ బస్సు లేదు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి" అని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**వనమహోత్సవ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగరనిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18 :వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావర ణ సమతుల్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.అంతేగాకుండా పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రజాక్, తాండూర్ అటవీశాఖ అధికారులు, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,

**ఆడపిల్ల భారం కాదు, కుటుంబానికి వెలుగునిచ్చే దీపం**
**సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**
**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18 :వికారాబాద్ జిల్లా తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా తాండూరు మండలం గ్రామీణ ప్రాంతానికి, పట్టణానికి చెందిన 164 మంది లబ్ధిదారులకు రూ.1,64,19,024/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి  పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.జూన్ 25 నుంచి సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ ప్రారంభం కానుందని, అర్హులైన ఓటర్లందరూ పాల్గొని అధికారులందరికీ  సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీడీవో, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు  పాల్గొన్నారు.

# సర్కారు బడిలో చదివి సత్తా చాటిన పదో తరగతి విద్యార్థులకు రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ బాసట

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసిన రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ సిద్దేశ్వర్**
**32 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసి ఘనంగా సన్మానించిన రాచమల్ల సిద్దేశ్వర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**ప్రభుత్వ బడిలో మెరిట్ సాధించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రకాష్ గౌడ్, సిద్ధేశ్వర్ ఆకాంక్ష**



రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ తో పాటు మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు స్వర్గీయ రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ బాసటగా నిలిచింది. ఈ మేరకు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటి మెరిట్ సాధించిన 32 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేసి అభినందనలు తెలిపారు ట్రస్ట్ చైర్మన్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ సర్కిల్ తో పాటు శంషాబాద్ మండలం లోని వివిధ 15 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఇటీవల టెన్త్ ఫలితాల్లో సత్తా చాటారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ తో పాటు మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి లో మెరిట్ సాధించిన 32 మంది విద్యార్థులకు గురువారం నాడు దివంగత రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ మేరకు సిద్ధాంతి ముదిరాజ్ భవన్ లో దివంగత చెన్నమ్మ తనయుడు, ట్రస్టు చైర్మన్, రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల అభినందన సభకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు 32 మంది విద్యార్థులకు చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు ప్రస్తుత చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్. అంతేకాకుండా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి విద్యార్థులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు సిద్దేశ్వర్. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..... ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మెరిట్ సాధించిన విద్యార్థులకు కాంగ్రెస్ రాష్ట్ర నేత రాచమల్ల సిద్దేశ్వర్ తన తల్లి దివంగత రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా చేయూతన అందించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు కష్టపడి జీవితంలో పైకి రావాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.

**నేనూ సర్కారు బడిలో చదివి ప్రయోజకుడినయ్యా - రాచమల్ల సిద్దేశ్వర్**

తాను కూడా చిన్నప్పటినుండి తల్లిదండ్రుల రెక్కల కష్టంతో బడిలో చదివి ప్రయోజకుడినైనట్లు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, దివంగత రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రాచమల్ల సిద్ధేశ్వర్ పేర్కొన్నారు. శంషాబాద్ తో పాటు మండలంలోని వివిధ 15 పాఠశాలల్లో చదివిన 32 మంది విద్యార్థులు పదో తరగతిలో సత్తా చాటి మెరిట్ సాధించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో రాణించడంతోపాటు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సిద్దేశ్వర్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు తెలంగాణలో విద్యారంగం అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని సిద్ధేశ్వర్ ప్రకటించారు. ఈ రేపథ్యంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికి ప్రయత్నించాలని ఆయన పిలుపునిచ్చారు. సర్కారు బడిలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయుల చేత విద్యాబుద్ధులు నేర్పిస్తారని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలని రాచమల్ల సిద్దేశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి మాజీ కౌన్సిలర్ రాచమల్ల గీత సిద్దేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్ తదితర విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి-44 పై గల ధాబాలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు: సీఐ తూప్రాన్  వెంకట రాజా గౌడ్



మెదక్ బ్యూరో  : నగర నిజం :తూప్రాన్ పట్టణ పరిధిలోని లిలి నిర్వహించారు. తనిఖీల సందర్భంగా కొన్ని ధాబాలలో అక్రమంగా మద్యం సేవించేందుకు అనుమతిస్తున్నట్లు గుర్తించడంతో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని మొత్తం 6 ధాబాల నిర్వహాకులపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగు అరోమా ధాబా నిర్వహాకుడు గొల్ల మాధవ్, వినోద్ ధాబా నిర్వహాకుడు వినోద్ అజ్మీరా, న్యూ రెడ్డి ధాబా నిర్వహాకుడు అంజి రెడ్డి, శివరెడ్డి ఫ్యామిలీ ధాబా నిర్వహాకుడు రామ్ రెడ్డి, మనీషా ధాబా నిర్వహాకుడు గొల్ల బాలేష్, రెడ్డి ఫ్యామిలీ ధాబా నిర్వహాకుడు సతీష్ రెడ్డిలపై కేసులు నమోదు చేయడం జరిగింది.ప్రజలకు విజ్ఞప్తి: హోటళ్లు, ధాబాలు మరియు ఇతర వాణిజ్య సంస్థల్లో అక్రమంగా మద్యం సేవించేందుకు అనుమతించినట్లయితే సంబంధిత నిర్వహాకులు/బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి.ఈ తనిఖీలలో సీఐ తూప్రాన్  వెంకట రాజా గౌడ్, ఎస్ఐ గంగరాజు తూప్రాన్ మరియు ఇతర ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18 :వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం  యాలాల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండలానికి చెందిన  లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి యాలాల్ మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకురూ.46,05,336/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీడీవో, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు  పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మాతృక శక్తి శ్రీమంతం కానుక కిట్ల పంపిణీ

**గ్రామీణ గర్భిణీ స్త్రీలకు అవసరమైన సేవలు అందించేందుకు చేయూత**

**కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి యాదవ్**





నగరనిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18 : వికారాబాద్ జిల్లా యాలాల మండలం పరిధిలోని రాస్నం గ్రామాలలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు “మాతృక శక్తి శ్రీమంతం కానుక” కిట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల విజయలక్ష్మి స్వయంగా హాజరై గ్రామంలోని గర్భిణీ మహిళలకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కావలి సురేఖ మధు మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటివరకు ఇలాంటి శ్రీమంత కానుక కార్యక్రమం జరగలేదని, కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఈ విధంగా సహాయం అందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం గర్భిణీ మహిళల్లో సంతోషాన్ని నింపిందని తెలిపారు.ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు చీరలు, గాజులు, పోషకాహార వస్తువులు అవసరమైన ఇతర సామగ్రిని అందించడం ద్వారా వారికి అండగా నిలవడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. సమాజంలో ఆడపిల్ల పెళ్లి తర్వాత జరిగే శ్రీమంతం ఒక ప్రత్యేకమైన పండుగ అని, మాతృత్వ సమయంలో మహిళలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం రాస్నం సర్పంచ్ కావలి సురేఖ మాజీ జిల్లా కొ ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, దిలీప్ కుమార్, క్రాంతి అనిల్ కుమార్ గౌడ్, జగదీష్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో కాంక్రీట్ నిర్మాణాలు వద్దు.. పచ్చదనం పరిరక్షించాలి: ఆశాజ్యోతి

**వాకింగ్ ట్రాక్, మొక్కల పెంపకానికే పార్కు వినియోగించాలి -- ఇప్పటికే కాలనీలో వెల్ఫేర్ భవనం, దేవాలయ కమ్యూనిటీ హాల్ ఉన్నాయని వ్యాఖ్య**







ఎల్బీనగర్, జూన్ 18 (నగర నిజం): పార్కు స్థలంలో ఎలాంటి కాంక్రీట్ నిర్మాణాలు చేపట్టకుండా పచ్చదనాన్ని పరిరక్షించాలని సీనియర్ సిటిజన్ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్, చైతన్య మహిళా మండలి వ్యవస్థాపకురాలు (వనస్థలిపురం ఫేజ్-1) ఆశాజ్యోతి కోరారు. ఆమె మాట్లాడుతూ మహిళా మండలి ఎదుట చెత్త, ఆవు దూడల మలమూత్రాలు పేరుకుపోవడం, దేవాలయంలో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించిన సామగ్రిని అక్కడ వేయడం వల్ల స్థానికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పార్కును అభివృద్ధి చేస్తామని, వెల్ఫేర్ భవనం నిర్మిస్తామని కొందరు చెబుతున్నప్పటికీ, పార్కు ప్రాంతాల్లో శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు చేయరాదని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. కాలనీలో ఇప్పటికే వెల్ఫేర్ భవనం ఉండటంతో పాటు, దేవాలయ కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్ కూడా అందుబాటులో ఉందని ఆమె గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యే, డిప్యూటీ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులందరూ కలిసి పార్కు అభివృద్ధి కోసం మొక్కలు నాటడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలకు కృషి చేశారని చెప్పారు. పార్కును ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేలా పచ్చదనంతో అభివృద్ధి చేయాలని, నిర్మాణాలకు బదులుగా మొక్కల పెంపకం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆశాజ్యోతి విజ్ఞప్తి చేశారు.

# యాలాల్‌లో..

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

### చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**పాల్గొన్న యాలాల మండల్ కాంగ్రెస్ నాయకులు, యువకులు**




నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 18:వికారాబాద్ జిల్లా యాలాల్ మండల కేంద్రంలో గురువారం ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి యువజన సంఘం సభ్యులు, యువకులు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ.. సన్మార్గంలో పయనించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. శ్రీ శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత ప్రయాణించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్,మాజీ అధ్యక్షులు అయ్యగాళ్ళ భీమయ్య, యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయాలి

## - గులాబీ నేత కొనమొల్ల శ్రీనివాస్-

**శంషాబాద్ ఆర్బీ నగర్ 119 డివిజన్ లో బీఆర్ఎస్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం**

**జూన్ 21న శంషాబాద్ లోని జేడీ కన్వెన్షన్ లో నియోజకవర్గస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్న కేటీఆర్, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**కేటీఆర్ సభను జయప్రదం చేయాలని గులాబీ సైనికులకు కొనమొల్ల శ్రీనివాస్ పిలుపు**



రాజేంద్రనగర్, జూన్ 18(నగరనిజం ప్రతినిధి)ఈనెల 21న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ జేడీ కన్వెన్షన్ వేదికగా నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఓటర్ లిస్టు సవరణ, ఓటరు నమోదు ప్రక్రియ నేపథ్యంలో జూన్ 21న శంషాబాద్ లోని జేడీ కన్వెన్షన్ వేదికగా పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ తో పాటు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి హాజరు కాబోతున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ సభను జయప్రదం చేయడానికి గురువారం నాడు ఆ పార్టీ కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్..... జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన పార్టీ కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరు కాబోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ సభను జయప్రదం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పార్టీ యంత్రాంగం మొత్తాన్ని కేటీఆర్ సభకు తరలించేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. పార్టీ నేతలు కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి కేటీఆర్ సభను జయప్రదం చేయడానికి కృషి చేయాలని శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ల మహిళ అధ్యక్షురాలు మడుపతి పరమేశ్వరి నరేందర్,118,119 డివిజన్ల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ, పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి పరంధాములు, పార్టీ ఉపాధ్యక్షులు పెదిరిపాటి మురళి గౌడ్, పార్టీ నేతలు రాచమల్ల కార్తీక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ రాథోడ్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, యూత్ అధ్యక్షుడు పవిత్ర సాగర్, పదాల కార్యదర్శి పెట్రోల్ సాయి, శివ గౌడ్, దీపక్ గౌడ్, చిన్న గండు అరుణ్, కిట్టు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచమల్ల రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు కొమ్మూరి విజయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు సతీష్ యాదవ్,పార్టీ సీనియర్ నేతలు బైరమోని మల్లేష్ ముదిరాజ్, మక్బూల్, యువ నాయకులు అరవింద్, రోహిత్, శేఖర్, యాదగిరి తదిత కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**వనమహోత్సవ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



నగరనిజం ప్రతినిధి జూన్ 18:వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.అంతేగాకుండా పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి రేంజ్ ఆఫీసర్ నీరటి భాస్కర్, ఫారెస్ట్ అధికారులు, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్పోర్ట్ రోడ్డులో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**అక్రమ మార్గాల్లో మద్యం రవాణాకు చెక్ పెట్టడానికి ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు**

**ప్రయాణికుల వద్ద నుండి అక్రమ మద్యం స్వాధీనం**

**ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా తప్పుడు మార్గంలో మద్యం తరలిస్తే చర్యలు తప్పవన్న అధికారులు**





రాజేంద్రనగర్, జూన్ 18(నగరనిజం ప్రతినిధి)శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాన మార్గంలో ఎక్సైజ్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా విదేశాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ప్రయాణికులను లక్ష్యంగా చేసుకొని ఎక్సైజ్ పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. విదేశాలతో పాటు, గోవా, ఢిల్లీ, తదితర రాష్ట్రాల నుండి అక్రమ మార్గాల్లో ప్రయాణికులు మద్యం బాటిల్లను తరలిస్తున్నారని ఎక్సైజ్ పోలీసులు పక్కా సమాచారం అందుకున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా శంషాబాద్ విమానాశ్రయం తో పాటు విమానాశ్రయం పరిసరాల్లో ప్రత్యేక నిఘా పెట్టిన ఎక్సైజ్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు..... అక్రమ మద్యం రవాణాకు చెక్ పెట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయం ప్రధాన మార్గంలో ఎక్సైజ్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రయాణికులు విదేశాల తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా తప్పుడు మార్గాల్లో మద్యం బాటిల్లను తరలిస్తున్నారని సమాచారం అందిన నేపథ్యంలో ఈ స్పెషల్ డ్రైవర్ నిర్వహించారు. ఈ మేరకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ క్యాబులతో పాటు ఇతర వాహనాల్లో హైదరాబాద్ కు తరలి వెళ్తున్న ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ మేరకు కొందరు ప్రయాణికులు గోవా, ఢిల్లీ తదితర ప్రాంతాల నుంచి విలువైన మద్యం బాటిల్లను తరలిస్తున్నట్లుగా గుర్తించారు. దీంతో అక్రమమద్యాన్ని సీజ్ చేసిన ఎక్సైజ్ టాస్కోర్స్ పోలీసులు.... అక్రమ మార్గాల్లో మద్యం బాటిల్లను తరలిస్తున్న ప్రయాణికులపై కేసులు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా దేశ విదేశాల నుండి తప్పుడు మార్గాల్లో అక్రమ మద్యాన్ని తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు ప్రయాణికులను హెచ్చరించారు.

# శంషాబాద్‌లో సేవలు ప్రారంభించిన విజ్ మని

**శంషాబాద్ రాల్లగూడ రోడ్డులో నూతన శాఖను ప్రారంభించిన జోనల్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి**

**శంషాబాద్ ప్రాంత ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఆర్థిక సేవలు అందించడమే లక్ష్యమన్న శ్రీనివాస్ రెడ్డి**










రాజేంద్రనగర్, జూన్ 18(నగరనిజం ప్రతినిధి)మారుతున్న కాలానికి అనుగుణంగా శంషాబాద్ ప్రాంత ప్రజలకు అదునాతల సాంకేతిక పరిజ్ఞానంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆర్థిక సేవలను అందించడమే తమ సంస్థ లక్ష్యం అని విజ్ మని సంస్థ జోనల్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. శంషాబాద్ ప్రాంత ప్రజలకు ఆర్థిక సేవలను మరింత సులభతరం చేయాలనే ప్రధాన లక్ష్యంతో శంషాబాద్ వద్ద కొత్త బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. శంషాబాద్ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని రాళ్లగూడ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన బుజ్జి మనీ నూతన బ్రాంచీ నీ ఆ సంస్థ జోనల్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డి..... శంషాబాద్ ప్రాంత ప్రజలకు అధునాతన సదుపాయాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆర్థిక సేవలను అందించాలన్నదే తమ సంస్థ లక్ష్యమని ప్రకటించారు. శంషాబాద్ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆర్థిక సేవలను అందుబాటులోకి తేవాలన్నదే విజ్ మనీ సంస్థ లక్ష్యం అని ఆయన ప్రకటించారు. తమ సంస్థలో చేరే ఖాతాదారులకు సంతృప్తి, పారదర్శకత తో పాటు వేగవంతమైన సేవలను అందించడమే విజ్ మనీ ప్రధాన లక్ష్యమని శ్రీనివాస్ రెడ్డి వివరించారు. శంషాబాద్ లో నెలకొల్పిన నూతన శాఖ ద్వారా విదేశీ కరెన్సీ మార్పిడి, విదేశాలకు తొందరగా డబ్బు పంపి సౌకర్యం, ఫారెక్స్ ట్రావెల్ కార్డు సేవలు కస్టమర్లకు అందించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం అని శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. అదేవిధంగా ప్రయాణికులకు విమానా టికెట్ బుకింగ్, హాలిడే ప్యాకేజీలు, తక్కువ వడ్డీ రేటు తో గోల్డ్ లోన్లు అందించాలన్నది విజ్ మనీ ముఖ్య ఉద్దేశమని ప్రకటించారు. మరోవైపు సామాజిక బాధ్యతగా తమ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ మని సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు మరియు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు శ్రీనివాస్ రెడ్డి. అదేవిధంగా తొండుపల్లి ఎంపీఎస్ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫయర్ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం విజ్ మనీ పాటుపడుతుందని శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విజ్ మనీ సంస్థలో సభ్యులుగా చేరాలని చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ మనీ రీజినల్ హెడ్ రాజు తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**కుర్మపల్లి గ్రామ సర్పంచ్ కట్ట మహేష్**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య**

**కుర్మపల్లి గ్రామ ఉపసర్పంచ్ పుప్పాల శ్రీశైలం**

**ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ**



రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 18 ( నగరనిజం ) : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కుర్మపల్లి గ్రామ సర్పంచ్ కట్ట మహేష్, ఉపసర్పంచ్ పుప్పాల శ్రీశైలం అన్నారు. మానసిక ఒత్తిడి లేని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం చింతపల్లి మండలం కుర్మపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి వారు విద్యార్థి,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన అందించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా ఎదిగారని గుర్తు చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు మీ పిల్లలను పంపి ఆర్థికంగా ఇబ్బందుల పాలు కావద్దన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి వృద్ధిలోకి రావాలన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సులువుగా ఉంటుందన్నారు. చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకోని తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చైతన్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను బోధించే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, గ్రామంలో ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, 2 జతల యూనిఫాం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కట్ట మహేష్, ఉపసర్పంచ్ పుప్పాల శ్రీశైలం, వార్డు సభ్యులు కామాల ఆంజనేయులు, రఘువంశీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి చైతన్య, ఉపాధ్యాయులు ప్రణీత, ఆశ రాధ, సుజాత, గ్రామస్థులు చెవిటి జంగయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ౦

# హన్విక ఫ్లవర్ డెకరేటర్స్' దుకాణాన్ని ప్రారంభించిన టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



కొత్తపేట; జూన్,18 (నగర నిజం) కొత్తపేట నాగోల్ రోడ్‌లోని బండి సందీప్ నూతనంగా ఏర్పాటు చేసిన హన్విక ఫ్లవర్ డెకరేటర్స్ దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా, సరికొత్త డిజైన్లు మరియు ఉత్తమ సేవలతో ఈ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు స్వయం ఉపాధితో పాటు నలుగురికి ఉపాధి కల్పించేలా వ్యాపార రంగంలో అడుగుపెట్టిన యువ నిర్వాహకులుబి. సందీప్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.వ్యాపారంలో వారు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, గట్ల రవీంద్ర ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత ముప్పిడి లింగస్వామి గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, రాజు నాయక్, పందుల వెంకటేష్ గౌడ్, షఫీ, సుదర్శన్, రమేష్ గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఊటుపల్లిలో మిస్టరీగా మారిన తల్లి పిల్లల అదృశ్యం

**మొదటి భర్తను విభేదించి రెండో పెళ్లి చేసుకున్న ఆయేషా బేగం**

**మొదటి భార్యను వదిలించుకొని రెండో భార్య ఆయేషాతో ఊటుపల్లిలో నివాసముంటున్న సయ్యద్ అమీర్ అలీ అత్తర్**

**మొదటి భర్తతో ఇద్దరు పిల్లలు ఉండగా సయ్యద్ అమీర్ అలీ అత్తర్ ను రెండో పెళ్లి చేసుకున్న ఆయేషా**

**భార్య, పిల్లలు కనిపించడం లేదంటూ శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త**

**మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**



రాజేంద్రనగర్, జూన్ 18(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లిలో తల్లి ఇద్దరు పిల్లల అదృశ్యం మిస్టరీగా మారింది. మొదటి భర్తను విభేదించిన ఓ మహిళ..... ఇద్దరు పిల్లలు ఉండగానే పెళ్లయిన మరో వ్యక్తిని రెండో పెళ్లి చేసుకుని కనిపించకుండా అదృశ్యం అయింది. రెండో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.... ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లి ఇంద్రారెడ్డి కాలనీ ప్రాంతానికి చెందిన సయ్యద్ అమీర్ అలీ అత్తర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఇతనికి గతంలోనే ఫరీద్ బేగం నీ మహిళతో వివాహం జరిగినప్పటికీ కుటుంబ తగాదాల నేపథ్యంలో ఇద్దరు విడిపోయారు. దీంతో గత మే 20 వ తేదీన మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన ఆయేషా బేగం అనే మరో మహిళను రెండు వివాహం చేసుకున్నాడు సయ్యద్ అమీర్ అలీ అత్తర్. ఆయేషా బేగం కు కూడా ఇది రెండో వివాహం కావడం గమనార్హం. మొదటి భర్తతో ఇద్దరు సంతానం ఉన్నప్పటికీ భర్తను విభేదించి సయ్యద్ అమిర్ అలీ అత్తర్ ను రెండో పెళ్లి చేసుకుంది. ఈ మేరకు తన రెండో భార్యతో కలిసి ఊటుపల్లిలో నివాసం ఉంటున్నాడు సయ్యద్ అమీర్ అలీ అత్తర్. ఈ మేరకు తల ఇద్దరు పిల్లలతో కలిసి రెండో భర్తతో నివాసం ఉంటుంది ఆయేషా. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ బుధవారం ఉదయం 9 గంటలకు సయ్యద్ అమీర్ అలీ అత్తర్ ఏదో పని మీద బయటకు వెళ్ళాడు. ఆ తర్వాత పని ముగించుకుని ఇంటికి చేరుకోగా ఆయేషా బేగం తో పాటు ఆమె ఇద్దరు పిల్లలు అబ్దుల్ రెహమాన్ (7), అలీషా (5) ఇంట్లో కనిపించలేదు. దీంతో అమిర్ అలీ అత్తర్ వెంటనే తన భార్య ఆయేషా మొబైల్ ఫోన్ కు ఫోన్ చేయగా ఆమె ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో భార్యతో పాటు ఇద్దరు పిల్లల జాడ కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో గురువారం నాడు ఆయన శంషాబాద్ పోలీసులను అనుసరించి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. ఫిర్యాదుదారుడి భార్య ఆయేషా 5 అడుగుల ఎత్తు, తెలుపు రంగు ఉంటుందని, ఇంట్లో నుండి బయటకు వెళ్లిన సమయంలో బ్లాక్ కలర్ బురకా ధరించి ఉన్నట్లు, ఆమె హిందీ భాష మాట్లాడుతుందని సీఐ నరేందర్ రెడ్డి వివరించారు.ఆయేషా బేగం తో పాటు ఆమె పిల్లల గురించి ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే శంషాబాద్ పోలీసులకు తెలియజేయాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.

# సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రా డెవలపర్స్ నిర్వహించిన "తత్వ బిజినెస్ కన్వెన్షన్" ఘన విజయం





కొత్తపేట; జూన్, 18 (నగర నిజం)సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రా డెవలపర్స్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన "తత్వ బిజినెస్ కన్వెన్షన్" ఎంతో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేషన్ స్పీకర్ కంప నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, రియల్ ఎస్టేట్ రంగంలోని అపార అవకాశాలు, తన అనుభవాలు మరియు విజయ రహస్యాలను పాల్గొన్న వారితో పంచుకున్నారు.ఆయన మాట్లాడుతూ, "ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా రెండో ఆదాయం కోసం చూస్తున్న ప్రతి ఒక్కరికీ రియల్ ఎస్టేట్ అత్యుత్తమ రంగం. ఇందులోనే నిజమైన విలువ ఉంది. భూమిని నమ్ముకున్నవారు ఎందరో తమ తలరాతలను మార్చుకున్నారు. రియల్ ఎస్టేట్ మీ జీవితాన్ని సరికొత్త మలుపు తిప్పగల శక్తి కలిగిన రంగం" అని పేర్కొన్నారు.అలాగే,"రియల్ ఎస్టేట్‌లో ఉండండి... నిలబడండి... వినబడండి... కనబడండి..."అనే సందేశంతో పాల్గొన్న వారిలో నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత కల్లం వెంకటేశ్వర రెడ్డి (కె.వి. రెడ్డి)నాయకత్వంలో కంపెనీ ఉద్యోగులు, మార్కెటింగ్ అసోసియేట్స్, మహిళలు, నిరుద్యోగ యువత, అలాగే మారుమూల గ్రామాల నుంచి వచ్చిన అనేక మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రా డెవలపర్స్ తన – 2040 లక్ష్యంగా "లక్ష మంది కస్టమర్లకు సొంత ఇంటి కలను నెరవేర్చడం, లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం" అనే మహత్తర సంకల్పంతో ముందుకు సాగుతోంది.ఈ మహోన్నత ప్రయాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 18, (నగర నిజం) :విద్యుత్ లైన్‌ల సమీపంలోని చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా శనివారం (జూన్ 20) ఉదయం, మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 11 కేవీ ఉమర్ ఖాన్ గూడ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. దీంతో అవంతి కళాశాల, పౌల్ట్రీ ఫారం, ఉమర్ ఖాన్ గూడ గ్రామం తదితర ప్రాంతాలు ప్రభావితమవుతాయి. అలాగే 11 కేవీ అనాజిపూర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. అనాజిపూర్, గాయత్రి నగర్, లక్ష్మీనగర్ కాలనీ, అనాజిపూర్ పతి, గుంటపల్లి, మజీద్‌పూర్ గ్రామాలు ప్రభావితమవుతాయి. విద్యుత్ సరఫరా నిలిపివేతకు వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

# ఇంద్రానగర్ కాలనీలో ఓటరు నమోదు ఫారాల పంపిణీ



సికింద్రాబాద్, జూన్ 18, (నగర నిజం) :సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంద్రానగర్ కాలనీ, నార్త్ లాలాగూడ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటరు వివరాల సేకరణ, నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఫారాలను అందజేశారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలోని వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, అమర్ బన్సోడే, హనుమంతరావు, గీతా దయాకర్, జావేద్, దుబ్బాసి దేవా, తాండ్ర రమేష్, గొనే శ్రీనివాస్, తల్వార్ మహేందర్, లక్ష్మీనారాయణ, ఆరిఫ్, ఆరిక్, బాల్‌రాజ్, అజామ్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

